# ఆరుణికోపనిషత్తు

– డా. కోగంటి రామానుజాచార్యులు

**ఉపోద్ఘాతము :**

**ఆరుణికాఖ్యోపనిషత్ఖ్యాతసంన్యాసినోఽమలాః।**
**యత్ప్రబోధాద్యాంతి ముక్తిం తద్రామబ్రహ్మమే గతిః॥**

సామవేదాంతర్గతమైన ఆరుణికోపనిషత్తులో ఐదు(5) ఖండములు ఉన్నవి. ఇందులో యతీశ్వర ధర్మములను, త్యాగబుద్ధితో మోక్షప్రాప్తిని పొందే విశేషములను ప్రతిపాదించారు.

ఒకానొక సందర్భంలో ప్రజాపతి కుమారుడైన ఆరుణిముని బ్రహ్మలోకానికి వెళ్ళి నమస్కరించి మోక్షోపాయాన్ని అడుగుతూ త్యాగము తోనే కైవల్యము సిద్ధించునని అంటారు కదా! మరి అశేషకర్మలను ఎలా త్యాగం చేయాలి? అని అడుగగా ప్రజాపతి చెప్పనారంభించెను..

**"తం హోవాచ ప్రజాపతిస్తవపుత్రాన్భ్రాతౄన్బంధ్వాదీన్......... బ్రహ్మాండం చ విసృజేత్. దండమాచ్ఛాదనం చైవ కౌపీనం చ పరిగ్రహేత్ శేషం విసృజేదితి.**––నీవు పుత్రులను, సోదరులను, బంధువులను, శిఖను, యజ్ఞో పవీతమును, యాగములను, ఊర్ధ్వ, అధో లోకములను విడచి, ఈ దేహమునకు కనీస అవసరములైన దండము, దేహచ్ఛాదనము, కౌపీనము ఇలా అత్యవసరమైనవి మాత్రమే కలిగి ఉండి మిగిలినవన్నీ మనస్సుతో పరిత్యజించాలి అని ప్రథమఖండములో బోధించారు.

**ద్వితీయ ఖండములో "గృహస్థో బ్రహ్మచారీ వానప్రస్థో వా ....."** గృహస్థుడైనా, బ్రహ్మచారి అయినా, వానప్రస్థుడైనా లోకప్రయోజనాన్ని చేకూర్చే అగ్నికార్యములను

సర్వజీవులలో ఉండే జఠరాగ్నియందు ఆరోపణ చేయవలెను. ఈ విధంగా జఠరాగ్ని ఉపాసన చేస్తూ లౌకికాగ్నిని త్యజించాలి. గాయత్రీ మంత్రమును 'స్వవాక్' అనే అగ్నియందు ఆరోపించాలి. పెదవులతో ఉచ్ఛరించకుండా మనసులో మననం చేయాలి అని భావము. అలాగే యజ్ఞోపవీతములో 3 పోగులు ఏ అవస్థలను సూచిస్తాయో ఆ అవస్థలను ధారణచేస్తూ యజ్ఞోపవీతమును త్యజించవలెను. బ్రహ్మచారి కూడా మానసికంగా కుటుంబ సంబంధములను విడిచిపెట్టాలి. వానప్రస్థుడు, సన్యాసి పాత్రలను, వస్త్రములను, దండమును విడిచిపెట్టాలి.

ఆయా ఫలితముల కొఱకు పఠించే మంత్రములను తత్సంబంధ నియమములను, ఊర్ధ్వలోకాలను పొందటానికి చేసే యజ్ఞములను కూడా పరిత్యజించాలి. ఆహారముపై ఆశ విడచి కేవలం జీవించుటకు ఔషధం వలే ఆహారాన్ని స్వీకరించాలి. ఆహారం కోసం జీవించకూడదు. త్రిసంధ్యలకు ముందే ఉన్న కేవలమగు ఆత్మయందు స్నానం చేయాలి. సంధ్యావందన కర్మను 'సమాధి' రూపమగు ఆత్మయందు ఆచరించాలి. సర్వవేదములలోని ఆరణ్యకములను, ఉపనిషత్తుల పరమార్ధమును హృదయస్థము చేసుకొంటూ ఆత్మధ్యానమును చేయవలెను. బాహ్యమున – అంతరమున కూడా అన్నీ ఆత్మోపాసనగా చేయాలి. ఈ విధంగా ఏవేవి త్యాగం చేయాలో ద్వితీయ ఖండంలో చెప్పబడినది.

**తృతీయఖండంలో** – ఎందుకు త్యాగం చేయాలి? అనే ప్రశ్నకు సమాధానం చెబుతున్నారు. అన్నింటినీ విడిస్తేనే **"అహం బ్రహ్మాస్మి"** అనే భావన ఉద్భవిస్తుంది. ఈ సృష్టిలో కనిపించేదంతా ద్రష్ట – దృశ్యము – దర్శన రూపంగా ఉన్నది నేనే అని తెలుసుకోవడమే బ్రహ్మమును తెలుసుకోవడం. సర్వజీవులలో ఉన్నది నేనే అనే భావన రావాలి.

ఖల్విదం బ్రహ్మ.." అనే మంత్రాన్ని పఠిస్తూ, బ్రహ్మమును స్మరిస్తూ, **"సంన్యస్తం మయా..."** అని మూడుసార్లు ఉచ్చరించి, అన్నింటినీ సన్యసించాలి. దండము, కౌపీనములను ధరించి, ఆహారాన్ని ఔషధంలా గ్రహించాలి. అన్నీ విడిచిపెడితే రక్షణ ఎవరు? అంటే 1. బ్రహ్మచర్యము. 2. అహింసా 3. అపరిగ్రహం 4. సత్యం. ఈ నాలుగింటినీ జాగ్రత్తగా పాటించాలి. అవే రక్షాకవచంలా ఉంటాయి.

ఓ బ్రహ్మమా! నన్ను సాంసారిక భావముల నుండి రక్షించమని ఉపాసన చేయాలి. అదియే రక్ష. అని తృతీయ ఖండములో వర్ణించబడినది.

**చతుర్థఖండములో – "అథాతః పరమహంస పరివ్రాజకానామా సనశయనాదికం.."** యతీశ్వరులు ఏవేవి త్యజించాలి అనే విషయాన్ని, ఏ నియమాలను పాటించాలి అనే అంశములను ప్రతిపాదించారు.

బ్రహ్మచారి-యతీశ్వరుల నియమములు – భూమిమీదనే కూర్చోవటం, పడుకోవటం మొదలగు నియమములు పాటించాలి. సాధకులైన వారు కామ, క్రోధ, హర్ష, లోభ, మోహ, మద, మాత్సర్య, దంభ, దర్ప, ఇచ్ఛా, అసూయ, మమకారము, అహంకారములను త్యజించాలి.

**చాతుర్మాస్యదీక్ష–** యతీశ్వరుడు వర్షాకాలంలో చాతుర్మాస్యవ్రతశీలుడై ఉండవలెను. ఆ నాలుగు నెలలపాటు ఒక్కప్రదేశంలో ఉండి సత్సంగం నిర్వర్తించాలి. మిగిలిన ఎనిమిది నెలలు ఒక చోట ఉండకుండా సంచరిస్తూ ఉండాలి. ఒకేప్రాంతముమీద మమకారము ఉండరాదు. ఈ విధంగా యతీశ్వరులు ఇంకా చాలా నియమములను పాటించాలి.

**ఐదవఖండలో "స ఖల్వేవం యో విద్వాన్సోపనయనాదూర్ధ్వమేతాని ప్రాగ్వా త్యజేత్.."**– విద్వాంసులైన బ్రహ్మవేత్తలు ఉపనయనం తరువాతగానీ, ముందుగానీ

నిజస్వరూపమైన బ్రహ్మను ఆశ్రయించి తండ్రిని, కుమారులను, లౌకికాగ్నిని, భార్యను, లౌకిక, వైదిక కర్మలను, యజ్ఞోపవీతమును, మొదలైనవన్నీ త్యజించాలి. భిక్షాటనతో జీవించుట కొఱకు మాత్రమే ఆహారం స్వీకరించాలి. ఈ కనిపించేదంతా ఓంకారమే, అదే బ్రహ్మతత్వము అని గ్రహించాలి. ఎవరైతే ఓంకారమును భావిస్తూ, తాను ఓంకారస్వరూపుడనని తెలుసుకుంటాడో అతడే విద్వాంసుడు. సాధించవలసినది సిద్ధించిన పిమ్మట సాధనములను వదలినట్లు యతిదండమును, కృష్ణాజినమును, ఉపవీతమును విడిచి ఆత్మతత్త్వము నందే దృష్టికలవాడై ఉండాలి. ఇలా అన్నింటినీ త్యాగం చేసి అంతటా పరమాత్మను దర్శిస్తూ విష్ణుసాయుజ్యమును పొందగలడు. ఎవరైతే జాగరూకులై కామక్రోధాదులను విడచి నిర్మలహృదయముతో ఉంటారో వారు అంతటా పరమాత్మను మహావిష్ణువును దర్శించగలరు.

స్వస్తి

# ఆరుణికోపనిషత్

**శ్లో.** ఆరుణికాఖ్యోపనిషత్ఖ్యాతసంన్యాసినోఽమలాః ।
యత్ప్రబోధాద్యాంతి ముక్తిం తద్రామబ్రహ్మ మే గతిః ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ ఆరుణికోపనిషత్ ప్రారంభః**

ఓం ఆరుణిః ప్రాజాపత్యః ప్రజాపతేర్లోకం జగామ । తం గత్వోవాచ । కేన భగవన్కర్మాణ్యశేషతో విసృజామీతి । తం హోవాచ ప్రజాపతిస్తవ పుత్రాన్భ్రాతౄన్బంధ్వాదీన్ ఛిఖాం యజ్ఞోపవీతం చ యాగం చ సూత్రం చ స్వాధ్యాయం చ భూర్లోకభువర్లోకస్వర్లోకమహర్లోకజనోలోకతపోలోకసత్యలోకం చాతలతలాతలవితలసుతలరసాతలమహాతలపాతాలం బ్రహ్మాండం చ విసృజేత్ । దండమాచ్ఛాదనం చైవ కౌపీనం చ పరిగ్రహేత్ । శేషం విసృజేదితి ॥ 1 ॥

గృహస్థో బ్రహ్మచారీ వా వానప్రస్థో వా ఉపవీతం భూమావప్సువా విసృజేత్ । లౌకికాగ్నీనుదరాగ్నౌ సమారోపయేత్ । గాయత్రీం చ స్వవాచాగ్నౌ సమారోపయేత్ । ఉపవీతం భూమావప్సువా విసృజేత్ కుటీచరో బ్రహ్మచారీ కుటుంబం విసృజేత్ । పాత్రం విసృజేత్ । పవిత్రం విసృజేత్ । దండాంశ్చ లౌకికాగ్నీంశ్చ విసృజేదితి హోవాచ । అత ఊర్ధ్వమమంత్రవదాచరేత్ । ఊర్ధ్వగమనం విసృజేత్ । త్రిసంధ్యాదౌ స్నానమాచరేత్ । సంధిం సమాధావాత్మన్యాచరేత్ । సర్వేషు వేదేష్వారణ్యకమావర్తయేదుపనిషదమావర్తయేదుపనిషదమావర్తయేదితి ॥ 2 ॥

ఖల్వహం బ్రహ్మసూచనాత్సూత్రం బ్రహ్మసూత్రమహమేవ విద్వాన్ త్రివృత్సూత్రం త్యజేద్విద్వాన్య ఏవం వేద సంన్యస్తం మయా సంన్యస్తం

మయా సంన్యస్తం మయేతి త్రిరుక్త్వాభయం సర్వభూతేభ్యో మత్తః
సర్వం ప్రవర్తతే । సఖామాగోపాయోజః సఖాయోఽసీంద్రస్య వజ్రోఽసి
వార్త్రఘ్నః శర్మ మే భవ యత్పాపం తన్నివారయేతి । అనేన మంత్రేణ కృతం
వైణవం దండం కౌపీనంపరిగ్రహేదౌషధవదశనమాచరేదౌష **ధవదశనమాచరేత్** ।
**(పాఠభేదః – దౌషధవదశనం ప్రాశ్నీయాద్యథా లాభమశ్నీయాత్)**
బ్రహ్మచర్యమహింసాచాపరిగ్రహం చ సత్యం చ యత్నేన
హే రక్షత హే రక్షత హే రక్షత ఇతి ॥ ॥ 3 ॥

అథాతః పరమహంసపరివ్రాజకానామాసనశయనాదికం భూమౌ
**బ్రహ్మచారిణాం** మృత్పాత్రమలాంబుపాత్రం దారుపాత్రం వా (యతీనాం)
కామక్రోధహర్షరోషలోభమోహదంభదర్పేచ్ఛాసూయామమత్వాహంకారాదీనపి
పరిత్యజేత్ । వర్షాసు ధ్రువశీలోఽష్టౌమాసానేకాకీ యతిశ్చరేత్
**ద్వావేవ వా చరేద్ద్వావేవ వాచరేదితి** ॥ ॥ 4 ॥
**(పాఠభేదః – ద్వావేవ వావిచరేద్ద్వావే వా విచరేదితి)**

స ఖల్వేవం యో విద్వాన్సోపనయనాదూర్ధ్వమేతాని ప్రాగ్వా త్యజేత్ ।
పిత్రం పుత్రమగ్న్యుపవీతం కర్మ కలత్రం చాన్యదపీహ యతయో
భిక్షార్థం గ్రామం ప్రవిశంతి పాణిపాత్రముదరపాత్రం వా ।
ఓం హి ఓం హి ఓం హీత్యేతదుపనిషదం విన్యసేత్ ॥
ఖల్వేతదుపనిషదం విద్వాన్య ఏవం వేద పాలాశం బైల్వమౌదుంబరం
దండమౌంజీం మేఖలాం యజ్ఞోపవీతం చ త్యక్త్వా శూరో య ఏవం వేద ।
తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః । దివీవ చక్షురాతతం ।
తద్విప్రాసో విపన్యవో జాగృవాంసః సమింధతే । విష్ణోర్యత్పరమం పదమితి ।
ఏవం నిర్వాణానుశాసనం వేదానుశాసనం వేదానుశాసనమితి ॥ ॥ 5 ॥

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై ।
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి అథర్వవేదీయారుణికోపనిషత్సమాప్తః**